నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
4 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## విద్యార్థి లోకంపై పెరుగుతున్న

# మానసిక ఒత్తిడి

- ర్యాంకుల కోసం 18 గంటలు చదివిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో పెరుగుతున్న ఒత్తిళ్లు
- కార్పొరేట్ స్కూల్స్, కళాశాలల్లో.. విద్యార్థులకు నరకం
- ముక్కుపిండి మరీ .. ఫీజుల వసూళ్లు
- ఫీజులు ఇవ్వకుంటే హాల్ టికెట్లు ఇవ్వని వైనం
- మైక్రో, నానో, ఒలంపియాడ్ పేర్లతో మానసికంగా విద్యార్థులను కృంగదీస్తున్న వైనం
- తీవ్రమైన ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు
- పేరెంట్స్ రక్తాన్ని జుర్రుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలు


**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**


అత్యుత్తమమైన విద్య నభ్యసిస్తే డాలర్ల సంపాదనకు మార్గం సుగమమవుతుందని ఎప్పుడైతే భావించారో అప్పటి నుంచే విద్యార్థులపై మరింత ఒత్తిడి ప్రారంభమైంది. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై రోజు రోజుకు నమ్మకం సన్నగిల్లుతోంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల పాలిట ప్రభుత్వం నిర్ణయాలు కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. ప్రైవేట్ సెక్టార్ అంటే ప్రభుత్వానికి బంగారు బాతుగా మారింది. గత 40 సంవత్సరాల నుంచి రాష్ట్ర రాజకీయాల్లో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేస్తున్న వారికి కొన్ని విద్యాసంస్థలు ఉండటం గమనర్హం. ప్రభుత్వం ఉన్న పెద్దల సహకారంతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల నిర్వాహకులు వారికి అనుకూలమైన విధానాలను రూపొందించుకుంటున్నాయి. విద్యా హక్కు చట్టం చట్టుబండలైపోతుంది. ఫీజులు, ఇతరత్రా పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని రుచి చూడడం మరిగిన కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఒత్తిడి అధికంగా ఉండడంతో పలువురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. రకరకాల పేర్లతో కోర్సులు, టైం టేబుళ్లు రూపొందించడం, వేకువజామున 4 నుంచి రాత్రి 10 గంటల వరకు చదువే.. చదువు. దీంతో విద్యార్థులు మానసికంగా నలిగిపోతూ సూసైడ్ వైపునకు వెళ్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వానికి ఇవేమీ ఓ పట్టాన పట్టడం లేదు.

**ర్యాంకర్లు ఉదయం 4 నుండి రాత్రి 10 గంటల వరకు చదవాల్సిందే..**

గత 40 గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా వ్యవస్థను పూర్తిగా బ్ర ష్టు పట్టించి విద్యార్థులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని తీసుకొా చ్చే క్రమంలో అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని బలైన ఘటనలు మనం ఎన్నో చూశాం. ఇటీవల కాలంలో అనే కమంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురై

మిగతా 3వ పేజీలో






# నకిలీ కాటాల గుట్టురట్టు

- రిమోట్ కంట్రోల్ తో కాటాను ఆపరేట్ చేస్తున్న ఏజెంట్లు.
- 10 కేజీలకు ఒకటి, రెండు కేజీల వ్యత్యాసం చూపిస్తున్న కాటాలు
- రైతులను మోసం చేస్తున్న కమిషన్ ఏజెంట్లు,బ్రోకర్లు
- తనిఖీలు చేపట్టిన గుట్టు రట్టు.
- తూనికలు కొలతలు శాఖ అధికారి ఎస్.కే జాన్ సైదా



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి మండలం కట్టవారిపాలెం మెయిన్ రోడ్డు పక్కన గల పొగాకు పొలాల్లో రైతుల వద్ద నుండి కమిషన్ ఏజెంట్లు పొగాకు కొనుగోలు చేస్తున్నారు.ఈ విషయాన్ని అటుగా వస్తున్న తూనికల కొలతల శాఖ అధికారి గమనించి,కమీషన్ ఏజెంట్ల వద్ద ఉన్న కాటాలను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో కమిషన్ ఏజెంట్ల గుట్టురట్టయింది. రైతులను 10 కేజీలకు ఒకటి, రెండు కేజీల చొప్పున తూకంలో తేడా చూపిస్తూ రైతులను కమిషన్ ఏజెంట్లు దగా చేస్తున్నారని,రిమోట్ కంట్రోల్ ద్వారా వేయింగ్ మిషన్ లను ఆపరేట్ చేస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తూనికల కొలతల శాఖ అధికారి సీఐ ఎస్ కే జాన్ సైదా. రైతులెవరు మోసపోవద్దని ఏదైనా అనుమానం వస్తే వెంటనే మమ్మల్ని సంప్రదించాలని రైతులను కోరారు. ఈ విషయం పై మేజర్ న్యూస్ వివరణ కోరగా కాటాలను సీజ్ చేసి, వారికి జరిమానా వేయనున్నన్నట్లు తెలియజేశారు. కార్లకు వాడే రిమోట్లతో ఒక చిప్ సహాయంతో కాటాలను వాడుతున్నట్లు తెలిపారు.





## ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన

**పార్ధ హాస్పిటల్ ఆధ్వర్యంలో 500 మందికి ఉచిత వైద్య చికిత్స...**



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవసేవగా భావించి ఆదివారం దాచేపల్లి లోని శ్రీ వీర్ల అంకమ్మ తల్లి దేవస్థానం నందు పార్ధు తల్లి పిల్లల, జనరల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సాయి కర్ల బిగ్ టీవీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. సుమారు 500 మందికి పైగా ఉచితంగా వైద్య చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగింది. డాక్టర్ సాయి కర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత మెడికల్ క్యాంప్ కు మండలంలో విశేష స్పందన లభించింది . ప్రజలు, కూటమి నాయకులు ఆయనకు దుశ్శాలవతో అభినందించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ సాయికర్ల మాట్లాడుతూ, నా వంతుగా పేద ప్రజలకు సేవ చేయడం నేను ఒక బాధ్యతగా భావిస్తున్నానని, మీ అందరి సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు రోజుల్లో మరెన్నో పేద ప్రజలకు ఉచితంగా చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పగడాల భాస్కరరావు, తంగెళ్ళ శ్రీనివాసరావు , నర్రా పుల్లయ్య, మునగా నిమ్మయ్య సర్పంచ్ వలీ, సొసైటీ నారాయణ, శ్రీరాములు, కొప్పుల గిరీష్, కురాకుల దిలీప్, ఇండిపెండెంట్ కౌన్సిలర్ షరీఫ్, బుర్రి సురేష్,ఎల్లిశెట్టి అప్పారావు, జనసేన నాయకులు కటకం అంకారావు, అంబటి మల్లి, పాములు కిషోర్, తోట నాగేశ్వరరావు, కోట మధు,మాశెట్టి సాత్విక్, , యూత్ లీడర్ ప్రశాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలతో వివాహిత అదృశ్యం

**తెనాలి, మేజర్ న్యూస్ :** పిల్లలతో సహ వివాహిత అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ మఠం బజారుకు చెందిన 26 ఏళ్ల పోతార్లంక యామిని తన తొమ్మిది, ఆరేళ్ల వయసున్న కుమార్తెలతో కలిసి ఆదివారం రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు సోమవారం నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్‌లో క్షేత్రస్థాయి కార్యక్రమాలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు తెనాలి వారి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమములో భాగంగా సోమవారం డాక్టర్ ఎం సునీత, సిడిపిఓ ఆధ్వర్యంలో పట్టణంలోని 31వ వార్డు లోని అంగన్వాడి కేంద్రములలో సమావేశం నిర్వహించారు. ప్రజలకు బాల్య వివాహాల నిర్మూలన, 18 సం.లు నిండకుండా అమ్మాయిలకు, 21 సం.లు నిండకుండా అబ్బాయిలకు వివాహము చేయటం చట్టరీత్యా నేరమని వివాహము చేసిన వారు, వివాహమునకు హాజరైన వారు మొదలైన వారందరూ కూడా శిక్షార్హులు అని బాల్య వివాహాలు వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిర్మూలిస్తాము అని సిగ్నేచర్ కాంపెయిన్ మరియు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో సెక్టార్ సూపర్వైజర్ వై నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు శాంత కుమారి, రాహేలు పాల్గొన్నారు.

## సినీనటుడు పోసానికి 14రోజుల రిమాండ్

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై నరసరావుపేటలో పలు కేసుల్లో కేసులు నమోదైన సంగతి తెలిసిందే. సోమవారం ఆయనకు న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించింది. అయితే నరసరావుపేట సబ్ జైలులో సరైన సదుపాయాలు లేకపోవడంతో పోలీసులు పోసానిని గుంటూరుకు తరలించారు.

## నూతన దంపతులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** నూతన దంపతులు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఉండాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా,టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా నారా లోకేష్ టిడిపి కార్యాలయానకు పంపిన పెళ్లి కానుక స్థానిక టిడిపి నేతలు సోమవారం స్థానిక చావాస్ గ్రాండ్‌లో జరిగిన వివా హానికి హాజరై అందజేశారు. రాష్ట్ర టిడిపి మైనారిటీ అధికార ప్రతినిధి ఖుద్దూస్ మాట్లాడుతూ నూతన వధూవరులు మెర్సీ ప్రెస్లిల్ల ,ఉమేష్ చంద్ర దంపతులకు మంత్రి నారా లోకేష్ పెళ్లి కానుకగా నూతన వస్త్రాలు పంపి శుభాకాంక్షలు తెలిపారని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ లో ఉండి రాలేక పోతున్నాను కనుక నూతన దంపతులకు ఆశీస్సులు తెలుపమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారని ఆశీస్సులు నూతన దంపతులకు తెలిపారు.

# కొత్త థెరపీల అభివృద్ధిలో ఉపయోగాలు ఎన్నో

- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ అప్పారావ్ పొదిలె
- విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** క్రిస్పర్9 సాంకేతికత ద్వారా జీనోమ్‌లో నిర్దిష్ట మార్పులు చేయడం, జన్యుపరమైన రుగ్మతలను సరిదిద్దడం, వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందడం, కొత్త థెరపీలను అభివృద్ధి చేయడంలో విస్తృతంగా ఉపయోగపడుతోందని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ అప్పారావ్ పొదిలె అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " సైన్స్ అకాడమీస్ లెక్చర్ వర్క్‌షాప్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మోలిక్యులర్ బయోలజీ అండ్ బయోటెక్నాలజీ" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ అప్పారావ్ పొదిలె మాట్లాడుతూ ప్లాంట్ మైక్రోబియోమ్ అనేది ఒక మొక్క చుట్టూ మరియు దాని లోపల నివసించే సూక్ష్మజీవుల (బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వైరస్‌లు, మరియు ఇతర మైక్రో ఆర్గానిజం) సమూహమని, ఈ సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదల, వ్యాధి నిరోధకత, మరియు భూసార వృద్ధికి ఎంతో సహాయపడతాయని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితిలో ప్లాంట్ మైక్రోబియోమ్‌పై పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయని, వీటి పారిశ్రామిక, వ్యవసాయ, మరియు ఔషధ రంగాల్లో అనేక అనువర్తనాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన అస్పైర్ బయోనెస్ట్ డైరెక్టర్ అండ్ కోఆర్డినేటర్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ హెడ్ ప్రొఫెసర్ రాజగోపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ వ్యవసాయం, బయోటెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, ఔషధ పరిశ్రమ మరియు సంబంధిత రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆవిష్కర్తలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు మార్గదర్శకత్వం, పేటెంట్ మార్గదర్శకాలు, నిధుల సాయం, శిక్షణలు మరియు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. సింగిల్ – సెల్ సిక్వెన్సింగ్ సాంకేతికత ద్వారా, వ్యక్తిగత కణాల జీనోమిక్ మరియు ట్రాన్స్క్రిప్టోమిక్ సమాచారం పొందవచ్చునన్నారు. ఇది కణ స్థాయి వివిధతలను అర్థం చేసుకోవడానికి, కేన్సర్ వంటి రుగ్మతలలో కణాల పరివర్తనలను గుర్తించడానికి సహకరిస్తుందన్నారు. సింథటిక్ బయాలజీ ద్వారా, కొత్త జీవకణాలు, జీవసంస్థలు సృష్టించడం, కొత్త ఔషధాలు, బయోఫ్యూయెల్స్, మరియు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషి స్తోందన్నారు. ప్రస్తుతకాలంలో, వాతావరణ మార్పులు మరియు పర్యావరణ పరిస్థితులలోని మార్పులు వల్ల అజీవ ఒత్తిడి అనేది పంటల మరియు సముద్ర జీవుల (శైవలాలు, మొక్కలు) ఉత్పత్తిపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోందన్నారు. పొడి, ఉష్ణోగ్రత మార్పులు, లవణత్వం, మరియు లోహ కాలుష్యం వంటి ఒత్తిళ్ల కారణంగా జీవ వ్యవస్థలు ప్రభావిత మవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా హాజరైన బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ పీ.కొండయ్య మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో ఒకటిగా మారిందన్నారు. క్యాన్సర్ కణాలు అవశ్యక సిగ్నలింగ్ మార్గాలను నిరంతరం యాక్టివ్‌గా ఉంచి అన్‌కంట్రోల్డ్‌గా పెరుగు తాయన్నారు. క్యాన్సర్ కణాలు పెరుగుదల నియంత్రణ చేసే ప్రోటీన్లు (పి53, రెటినోబ్లాస్టోమా ప్రోటీన్) పనితీరును దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. కారోటెనాయిడ్లు శక్తివంతమైన యాంటీఆక్సి డెంట్లుగా పనిచేసి, క్యాన్సర్ మరియు గుండెజబ్బుల నివారణలో సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్, వర్క్‌షాప్ కన్వీనర్ ఆగేపాటి ఎస్.రాఘవేంద్రరావు మాట్లాడుతూ మొక్కలు మన జీవితానికి పునాది మాత్రమే కాకుండా అవి మనకు ఆహారం, ఆక్సిజన్ అందించడమే కాదు, మన శాస్త్రీయ అవగాహనకు, పర్యావరణ సమతుల్యతకు, ఆర్థిక అభివృద్ధికి కీలకంగా ఉంటాయన్నారు. మొక్కల విశేష గుణాలు వాటిని అసాధారణంగా ఆసక్తికరమైనవిగా మారుస్తాయని పేర్కొన్నారు. మొక్కలు కేవలం జీవనాధారం మాత్రమే కాదని, అవి ప్రకృతి అద్భుతాలని తెలియజేసారు. మొక్కల ఆలోచన శక్తి, వైద్య ప్రయోజనాలు, ప్రకృతి పరిరక్షణలో పాత్ర మరియు అందచందాలు వాటిని మరింత ఆసక్తికరమైనవిగా మారుస్తాయన్నారు. మనం మొక్కలను రక్షించడమే కాదు, వాటి గురించి మరింతగా అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో పెకిలించాలి

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో సహ పెకలించి వేయాలని, మాదక ద్రవ్యాల వినియోగాను కట్టడి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. సోమవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమ యంలో మాదక ద్రవ్యాల అంశాన్ని గళ్ళా మాధవి లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత మాదక ద్రవ్యాల మీద ఉక్కు పాదం మోపటం జరిగినది.అయిన కూడా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చిన్నచిన్న దుకాణాల్లో మైనర్లకు కూడా దీనిని అధికంగా విక్రయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో యువతకు స్కిల్ సెంటర్ లు ఏర్పాటు, కొత్త పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ కల్పన కోసం కృషి చేసే ఎన్డీయే కూటమి ఒక వైపు ఉంటె, భారతదేశ దశ, దిశని మార్చే యువత జీవితాన్ని రీహాబిటేషన్ సెంటర్, డీఅడిక్షన్ సెంటర్లకు వెళ్ళే రోగులుగా మార్చి వారి జీవితాన్ని నాశనం చేసిన వైసిపి ఇంకో వైపు ఉన్నది.మన టిడిపి హయాంలో చెక్ పోస్టుల ఏర్పాటు, శివారు ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ ఉండేది, గడిచిన 5 ఏళ్ళలో ఈ వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అర్బన్ ప్రాంతం కావటం వలన వివిధ ప్రాంతాల వారు దీనిని అడ్డాగా చేసుకొని గంజాయి మరియు మాదక ద్రవ్యాలను సరఫరాతో పాటు యువతకు విక్రయిస్తున్నారు. పోలీసులు కూడా వారిని అరెస్టులు చేస్తున్న పరిస్థితి ఉంది కనుక హోం మంత్రి మా నియోజకవర్గంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంతో పాటు, నిర్వీర్యమయిన పోలీస్ పెట్రోలింగ్, చెక్ పోస్టులను తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్నాను.

**శివారు ప్రాంతాల్లో పెట్రోలింగ్, చెక్ పోస్టులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**హోం మంత్రి అనిత సమాధానం ఇస్తూ...**

వైసిపి హయాంలో 11 వేల ఎకరాలు ఉన్న గంజాయి సాగుని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉక్కు పాదం మోపి 100 ఎకరాలకు తీసుకొని వచ్చాము. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చంద్రబాబునాయుడు ఈగల్ టీం ను ఏర్పాటు చేసి గంజాయి మీద ఉక్కు పాదం మోపాము. దీనిని సమూలంగా రూపుమాపుతమని, అలాగే మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టటం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. ఇప్పటికే అనేక కేసులు నమోదు చేసాము. కాబట్టి సభ్యులు గళ్ళా మాధవి సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హోం మంత్రి అనిత హామీనిచ్చారు.

# విద్యార్థి లోకంపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి..

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ విద్యాసంస్థలకు చెందిన యాజ మాన్యం విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించే క్రమంలో మైక్రో షెడ్యూల్స్, టైం టేబుళ్లను తయారు చేసి ఎవరైతే ర్యాంక ర్లు ఉంటారో వారిని ఉదయం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సుమారు 18 గంటల పాటు చదివిస్తూ ఉండడం గమనార్హం. ఈ క్రమంలో ఇంటర్ విద్యకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ గ్రూపులకి చెందిన విద్యార్థులు నీట్ లేదా ఐఐటీలో సీటు సాదించేందుకు వీరిపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉందని చెప్పవచ్చు. తమ పిల్లలు డాక్టర్లు కావాలని, ఇంజనీర్లు కావాలని విద్యాసంస్థల యాజమాన్యం అడిగినంత మొత్తం చెల్లించడమే కాకుండా యాజమాన్యానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తున్నారనడంలో అతిశయోక్తి కాదు. గతంలో చదువులతో పోలిస్తే ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో తమ బిడ్డ లు ఉన్నతస్థాయిలో ఉండాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నా రు. ప్రస్తుతం విద్యా వ్యవస్థలో వస్తున్న సమూల మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో పోటీతత్వం తీవ్రస్థాయిలో పెరిగి ంది. ఆయా విద్యా సంస్థల్లో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సతి గృహాలలో ఉండే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యా ర్థులను, ద్వితీయ సంవత్సరంకి చెందిన విద్యార్థులు ర్యాగింగ్ చేయడం పరిపాటిగా మారింది. ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై యాజమాన్యం వేధింపులు ఒకవైపు.. సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ మరోవైపు ఉండడంతో కొందరు విద్యార్థు లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలా విద్యార్థుల ఆత్మ హత్యలు, మానసిక ఒత్తిడి నివారణ కోసం ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టిన పాపాన పోలేదు. ఇందుకోసం ప్రతి కళాశాలలో వారానికి ఒక్క సారి అయినా విద్యార్థుల్లో స్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపేందుకు నింపేందుకు అవ గాహన కార్యక్రమాలతో పాటు ర్యాగింగ్ నివారణ కోసం చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**కళాశాలల్లో, వసతి గృహాల్లో కనీస వసతులు కరువు**

నాణ్యమైన విద్యను అందిస్తున్నామనే పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో చేస్తున్నా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు తమ పాఠశాలల్లో, కళాశాలల్లో, వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, తల్లిదండ్రులకు దూరంగా.. ఒంటరిగా ఉండాల్సి రావడం పిల్ల ల్లో ఆత్మహత్యల ప్రేరేపణకు కారణమవుతోం కారణమవుతోంది. ప్రతి విద్యా సంస్థల్లో పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేసి కనీసం నెలకు ఒకసారైనా కమిటీ మీటింగ్ ద్వారా విద్యార్థుల సమస్యలను యాజమాన్యానికి తెలియజేసేలా చర్యలు చేపడితే కొంతవరకు ఇలాంటి సంఘటనలు నివారించేందుకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టళ్ల నిర్వహణ, కనీస సౌక ర్యాలు, బోధన, వసతులు లేని విద్యా సంస్థలను సందర్శించి, ఆయా విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి. జిల్లాలోని పలు విద్యా సంస్థలలోనూ, వాటి అనుబంధ వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల మానసిక, శారీరక, ఆరో గ్య రక్షణ, భద్రత ప్రశ్నార్థకంగా తయారైంది.

**అనుభవం లేని వారితో బోధన...**

గుంటూరు పల్నాడు జిల్లాలలో కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అనుభవం లేని వారితో బోధన, బోధనేతర లేని సిబ్బం దితో విద్యాసంస్థలను నిర్వహిస్తున్న ఫలితంగా విద్యార్థులు ఆత్మహత్యల వంటి తీవ్రమైన చర్యలకు పాల్పడడం, లైంగిక వేధింపుల దురదృష్టకరమైన సంఘటనలు జరుతున్న నేపథ్యం లో ప్రభుత్వ ఉన్నతాధికారులు విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విచారణ జరిపి చర్యలకు ఆదేశాలు జారీ చేయాలి. ప్రధానంగా జిల్లాలోని విద్యాసంస్థలలో ర్యాగింగ్, విద్యార్థుల ఆత్మహత్యలు, మానసిక ఒత్తిడి నివారణకు జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయా అని ప్రజలు కోరుతున్నారు.

**వ్యాపార సముదాయాలు, అపార్ట్మెంట్‌లలో విద్యా సంస్థలు..**

ఉమ్మడి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా గాలీ, వెలుతురు లేని తరగతి గదులు, కనీస వసతులు, అగ్ని ప్రమాదాలకు, భద్రత, రక్షణ లేని విధంగా విద్యాసంస్థల నిర్వహణ చేస్తున్నా యి. ఆట స్థలాలు లేకుండా, నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాల లో, వ్యాపారసముదాయాల్లో, నివాస గృహాల్లో, అపార్ట్మెంట్ లలో విద్యాసంస్థల నిర్వహణపై సంబంధిత రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలకు అనుబంధంగా హాస్టళ్లను, పీ జీ హాస్టళ్లను ప్రభుత్వ అనుమతులు లేకుండా, రక్షణ, భద్రత లేని భవన సముదాయాలలో నిర్వహిస్తున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని కళాశాలలు, పాఠశాలలలో కనీసం ప్లేగ్రౌండ్స్ కూడా లేకపోయినా విద్యాశాఖ అధికారులు అవైపు కన్నెత్తి కూడా చూడరు..

**విద్యార్థుల మానసిక ప్రవర్తన, నడవడికపై పర్యవేక్షణ ఏది..?**

శిక్షణ లేని సిబ్బంది, కనీస సౌకర్యాలు, వైద్య సిబ్బంది, విద్యార్థుల మానసిక ప్రవర్తన, నడవడికపై పర్యవేక్షణ ఖచ్చితం గా ఏర్పాటయ్యేలా చూడాల్సి ఉంది. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డ ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశించడంలో తప్పు లేదు కాని., లక్షల్లో ఫీజులు చెల్లించాం.. కదా అని ఇక బిడ్డల వైపు చూడ కుండా ఉండే తత్వాన్ని కూడా విడనాడి నిత్యం బిడ్డలకు అందు బాటులో ఉండేలా చూసుకోవాలని మానసిక నిపుణులు చెబుతున్నారు.




గుంటూరు నగరంలోని పట్టాభిపురం లో ఉన్న శ్రీ పూజిత స్కూల్లో ఆలస్యంగా వచ్చే విద్యార్థులకు తీవ్రమైన పనిష్మెంట్ ఉంటుంది. ఏ కారణం చేతనైనా ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఆయా విద్యార్థిని విద్యార్థులు కలెక్టరేట్ నుండి గుజ్జనగుంట్లకు వెళ్లే ప్రధాన రహదారిపైనే నడి ఎండలోనే నిల్చవలసి వస్తుంది.

## లేట్ కమర్స్ వస్తే ప్రధాన రహదారిపై నిల్చోవాల్సిందే..

ఇదేమిటి.. కనీసం పాఠశాల లోపలికి కూడా రానీయరా, నీడలోనైనా నిల్చోపెట్టరా అని అడిగిన తల్లిదండ్రులకు చాలా చులకన భావంతో లేటుగా ఎందుకు వచ్చారంటో నిర్లక్ష్యపు సమాధానం వస్తుంది. ట్రాఫిక్ జామ్ కారణంగానో లేదా విద్యార్థులు వచ్చే వాహనాలకు ట్రబుల్ రావడమో.. లేక ఆలస్యంగా బయలుదేరడమో... కారణం ఏదైనా ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పాపానికి సుమారు అరగంట పాటు ఎండలో నిలిచి పెడుతున్న తీరు ఆ వైపుకు వెళ్లే వారందరినీ ఆలోచింపజేస్తుంది. ఈ పాఠశాల ప్రధాన రహదారి పైన ఉండటం గమనార్హం. అవసరమైన మేరకు ఆటస్థలం, నీడపాటున అదనపు భవంతులు, విద్యార్థులు యోగక్షేమాలు కనుక్కునే పరిస్థితుల్లో కూడా పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ అధికారులు లేకపోవడం శోచనీయం. ఈ అంశంపై వెంటనే విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు..

# తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : నార్త్ డిఎస్పి మురళీకృష్ణ





**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మార్చి నెల ఒకటి నుంచి చట్టంలోని కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయని నార్త్ డిఎస్పి మురళీకృష్ణ అన్నారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం పెదకాకాని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి నిబంధనల వాహనాలను నడపాలని తెలిపారు. హెల్మెట్ లేకపోయినా, నిబంధనలో పాటించక పోయినా భారీ మొత్తంలోనే జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా కారు నడిపే టప్పుడు కూడా సీటు బెల్టు వరసుకోవాలని, అతివేగం ప్రాణహానికి మూలం అవుతుందని వాహనదారులకు సూచించారు. వాహనదారులు డ్రైవర్ తో సహా వెనక కూర్చున్న వ్యక్తికి కూడా హెల్మెట్ ఉండాలని కొత్త చట్టం లో ఉందన్నారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అని పెదకాకాని సిఐ టిపి నారాయణస్వామి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఆటోలను నిలిపితే కఠిన చర్యలు

**ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్**




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు వాహనాలను రాతి కొన్నిబంధనలకు విరుద్ధంగా వారికి కేటాయించిన నిర్ణీత స్థలంలో కాకుండా రోడ్లపై నిలుపుతూ వాహనదారులకు, ఇతర సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఆయా ప్రదేశాల్లోని వివిధ వ్యాపార సముదాయాల వారు, షాపుల వారు వాహనాలను తమ షాపుల ముందు రోడ్లపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగేవిధంగా పార్కింగ్ చేపిస్తున్నట్లు పరిశీలించడం జరిగినది. వారు తగిన పార్కింగ్ స్థలాన్ని అధికారుల వద్ద నుండి కేటాయించుకోవాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అనేది బాధ్యతగా భావించాలని లేనియెడల నూతన మోటార్ వాహనాల చట్ట ప్రకారం భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. లాలాపేట, పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంటీబి, హిమనీ , పల్నాడు బస్టాండ్, ఎత్తు రోడ్డు, పూలకోట్ల బజారు, నల్లచెరువు ప్రధాన రహదారి, దర్గా ఆయా సెంటర్లలో డ్రోన్ గస్తీ నిర్వహించి వాహనాల కదిలికలు, పార్కింగ్ సరళని పరిశీలించడం జరిగింది. నగరంలో ఇకనుండి నిరంతరం డ్రోన్ కెమెరాలతో గస్తీ నిర్వహించడం జరుగుతుందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వేగవంతంగా వెళ్లే వాహనం యొక్క నెంబర్ ప్లేట్ ని కనిపెట్టే గలిగే సామర్థ్యం తో ఉన్న డ్రోన్ కెమెరాను ఉపయోగిస్తూ డోన్ గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అతివేగంగా, ప్రమాదకరంగా, త్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేయడం అంటే చర్యలను కట్టడి చేసే దిశగా నిర్వహిస్తున్నమని తెలిపారు. పైన పేర్కొన్న విధంగా ఎవరైనా చేస్తే డ్రోన్ కెమెరా లోని దృశ్యాల ఆధారంగా వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## 'రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతోంది'

**పోసానికి అండ ఉంటాం**

**మీ బెదిరింపులకు భయపడేది లేదు**

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** 'రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తోందని,తెలుగుదేశం నాయకుల ఆనందం కోసమే 62 ఏళ్ల పోసాని కృష్ణమురళిని అరెస్టు చేసి హింసిస్తున్నారని నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇంఛార్జి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. మీ బెదిరింపులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడరని చెప్పారు. సోమవారం నరసరావుపేట తెలుగుదేశం నాయకుడు కొట్టా కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సినీ నటులు పోసాని కృష్ణ మురళిని అరెస్టు చేసి పీ టీ వారెంట్ పై నరసరావుపేట కోర్టుకి పోలీసులు హాజరు పరిచారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో సినీనటులు పోసాని మురళి మాట్లాడారనే కారణంతో 7 ఏళ్ల లోపు శిక్ష పడే అవకాశం ఉన్నప్పటికీ, 41 నోటీసులు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆర్డర్ ఉన్నా, కేవలం తెలుగుదేశం నాయకుల మెప్పు కోసం 41 నోటీసు ఇవ్వకుండా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. ఒకే కేసులో 14 చోట్ల కేసులు పెట్టి, 14 ఎఫ్ఆర్ లు కట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే పోసానికి గుండెకు స్టంట్ అమర్చారని ,అయినప్పటికీ కేవలం తెలుగుదేశం నేతల ఆనందం కోసం మాత్రమే ఆయనను అరెస్టు చేసి హింసిస్తున్నారని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులపై 15 కేసులు పెడితే రేపు 30 కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందనీ, ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి నిన్న ఒక సమావేశంలో మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పనిచేస్తే పాముకు పాలు పోసినట్లేనని చెప్పటం దారుణమని అభిప్రాయపడ్డారు. ఒక రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఈ రకంగా మాట్లాడటం దారుణమని, తెలుగుదేశం పార్టీ ఓటేసిన వాళ్ళకి మాత్రమే పనిచేయాలని చెప్పటం ద్వారా ఈ సమాజానికి ఏ రక మయిన సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు, ఇటువంటి అక్రమ కేసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడరని ,అందరూ ధైర్యంగా ఉన్నారని ,పోసాని కృష్ణమూర్తి గారి బెయిల్ కు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందని, పోసాని కృష్ణ మురళికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.

# ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు





**నూజెండ్ల, మేజర్ న్యూస్ :**

మండలంలో సీతారాంపురం గ్రామములోని ఎస్.వి. ఎస్.సి హై స్కూల్ నందు పదోవ తరగతి ఫేర్ వేల్ ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ (వినుకొండ) డైరెక్టర్ అండ్ కరెస్పాండంట్ కావూరి సాయి కుమార్, బ్రహ్మయ్య ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ మెమెంటోస్ ప్రైజ్ మనీ అందజేశారు. పాఠశాలకు విచ్చేసిన అతిథులకు, పేరెంట్స్‌కి పాఠశాల ప్రధానోపాధ్యాయులవారు శ్రీ శిష్టా కామేశ్వర రావు శర్మ పాఠశాల తరపున ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల తరపున కృతజ్ఞతలు తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలోలో పాఠశాల టీచర్స్ పిఎస్ ఆర్కే ప్రసాద్, భారతి రాణి, విశ్వనాథరెడ్డి, రమా దేవి, శిరీష, ఓబులమ్మ, నాగుర్భీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం దళితులపైనే కక్ష సాధింపు చర్యలు

### తీవ్రంగా ఖండించి నిరసన తెలిపిన దళిత సంఘాల




**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

దళిత జాతి ముద్దుబిడ్డ పివి సునీల్ కుమార్ సిఐడి చీఫ్ ని ఎటువంటి ఆధారాలు లేకుండా కూటమి ప్రభుత్వం కావాలనే డీజీపీ హోదా రాకుండా కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందరావు ఆరోపించారు. సోమవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్ లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ దళిత సంఘాల వారు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎం జిల్లా అధ్యక్షులు బండ్లమూడి చక్రి, కన్వీనర్ పి. భిక్షాలు, ఏఐఎం జిల్లా జోనల్ ఇన్చార్జి మధిర శేషయ్య, బి. పెద రంగయ్య, యేసు పాదం, రమేష్, రవి, చందు, చిన్న వెంకయ్య, శాంతిరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని హోంగార్డులను ఏపీకి బదిలీ చేయాలి

### ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని




**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఏపీకి చెందిన తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డులను వెంటనే బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ సుభాని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో మురళిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేలమంది హోంగార్డులు ఉమ్మడి ఏపీ తరపున హోంగార్డులుగా నియమితులయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనే ఉండిపోవాల్సి వచ్చిందని వారంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను వారి స్థానికతను బట్టి మార్చడం జరిగిందన్నారు. అయితే హోంగార్డులను మాత్రం మార్చలేదని వారు పేర్కొన్నారు. ఏపీకి చెందిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండగా వారి కుటుంబాలు ఇక్కడే ఉండడం, కొంతమంది హోంగార్డుల పిల్లలు తెలంగాణలోనే చదువుకుంటున్నారని వారు భవిష్యత్తులో స్థానికతను కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. పదకొండు సంవత్సరాలుగా సొంత రాష్ట్రానికి రావాలని వారు తాపత్రయపడిన రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం బదిలీలకు అభ్యంతరం లేదని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం అని చెప్పారు. హోంగార్డులకు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కే.మల్లికార్జున్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గజ్జల



**నకరికల్లు, మేజర్ న్యూస్ :**

నకరికల్లు మండలం అడ్డరోడ్డు వద్ద సర్పంచ్ అచ్చాల చిన్ననరసారెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసీ కళాశాలలో వైద్య పరికరాల తయారీ నియంత్రణ పై అవగాహనా సదస్సు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**




స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మసుటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ డిపార్టుమెంటు వారు వైద్య పరికరాల తయారీ, నియంత్రణ పై అవగాహనా సదస్సు జరిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల చైర్మన్ జుపూడి రంగరాజు అధ్యక్షత వహించి ముఖ్య అతిధిని సాద రంగా ఆహ్వానిస్తూ వైద్య పరికరాల ప్రాముఖ్యతని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. ముఖ్య అతిధి గా విచ్చేసిన గుజరాత్ రాష్ట్రం లోని పారిశ్రామిక నగరం వాపీ లోని మెరిల్ లైఫ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ సీనియర్ మేనేజర్ అంజుల్ జైన్ మాట్లాడుతూ తమ సంస్థ లో 2006 నుంచి వివిధ కార్డియో వాస్క్యులర్ డివైసస్, దయాగ్నొస్టిక్ ఎక్విప్ మెంట్, ఆర్థోపెడిక్ ఇంప్లాంట్స్, కోవిడ్ పరీక్షలు చేయటానికి ఉపయోగ పడే కిట్స్ లాంటి వైద్య పరికరాలను తయారు చేస్తున్నట్లు వాటి తయారీ విధానం, నాణ్యత పరీక్షలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో మన జాతీయ వైద్య పరికరాల తయారీ సంస్థలు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఫార్మసీ పట్ట భద్రులకు వైద్య పరికరాల తయారీ, నియంత్రణా రంగంలో అనేక ఉపాది అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మెరల్ లైఫ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ వారు హిందూ ఫార్మసీ కళాశాలతో అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిని కళాశాల యాజమాన్యం శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్. మదుసూదన రావు , ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఫార్మసు టికల్ రెగ్యులేటరీ అఫైర్స్ డిపార్టుమెంటు అధ్యాపకులు జి.రామకృష్ణ, ఎం. బీనాదేవి, చల్లా ఆదిలక్ష్మి, షేక్ సంజూద్, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనధికార, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో అనుమతులు లేని, నగరపాలక సంస్థ నుండి అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని, భవన నిర్మాణ పనులు ప్రారంభించిన నాటి నుండే నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం 2024 డిశంబర్ 17న వెలువరించిన ఉత్తర్వుల మేరకు ఏపి హైకోర్ట్ రిజిస్ట్రార్ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర పురపాలన,పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ రాష్ట్రంలో అనధికార కట్టడాల నిరోధానికి ప్రత్యేక మార్గదర్శకాలను అమలు చేయాలని ఫిబ్రవరి 2న ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సదరు ఉత్తర్వులను గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో తక్షణం అమలులోకి వస్తాయని, భవన నిర్మాణదారులు, బిల్డర్లు విధిగా పాటించాలని, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవన నిర్మాణానికి అనుమతులిచ్చే సమయంలోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే భవనంలోని నివాసానికి అనుమతి ఇస్తామని భవన నిర్మాణ యజమాని నుండి అంగీకార పత్రం తీసుకుంటామన్నారు. భవన నిర్మాణదారులు భవన నిర్మాణాలు పూర్తి అయ్యే వరకు నిర్మాణ అనుమతి ప్లాన్ ని ముందువైపు ఏర్పాటు చేసి ఉండాలన్నారు. నిర్మాణ సమయంలో ఉల్లంఘనలు జరగకుండా పట్టణ ప్రణాళిక అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తారని, భవన నిర్మాణ యజమాని విధిగా రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత వార్డ్ ప్రణాళిక అధికారులు నిర్మాణ దశలో ఉన్న భవనాలను తనిఖీలు నిర్వహించేప్పుడు సదరు రిజిస్టర్ లో తనిఖీ చేసిన తేదీతో పాటు, నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా జరుగతున్నదీ, లేనిదీ పూర్తి వివరాలను నమోదు చేస్తారన్నారు. భవన నిర్మాణంలో ఒప్పందాలను, నిబంధనలను ఉల్లఘించినట్లు తనిఖీల్లో గుర్తిస్తే సదరు నిర్మాణాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ నిలిపుదల చేస్తామని, ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆక్యుపెన్సీ పొందిన అనంతరం కూడా అనధికార నిర్మాణాలు చేస్తే, నిర్మాణాలను అతిక్రమించిన చర్యలు తప్పవన్నారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని భవనాలకు త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ కనెక్షన్ లు మంజూరు చేయబడవన్నారు. అక్రమ నిర్మాణాల్లో వ్యాపారాల నిర్వహణకు ట్రేడ్, వ్యాపారాలకు సంబందించిన అన్ని రకాల అనుమతులు మంజూరు చేయబడవన్నారు. బ్యాంక్ లు లేదా ఇతర ఆర్ధిక సంస్థలు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఉన్న భవనాలకే రుణాలు మంజూరు చేస్తాయన్నారు. అతిక్రమించిన నిబందనలను క్రమబద్ధీకరించుకొని ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన, తుది అనుమతులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.



# గాంధీ పార్క్ లోని ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీఎంసీ ఇచ్చే జీతాలే చెల్లించాలి

## ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మధుబాబు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్క్ లో ఔట్సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహించిన 13 మంది సెక్యూరిటీ గార్డ్స్ ను టెండర్ ద్వారా సేవా సుప్రీమ్ అనే సంస్థకు అప్పగించి వారితో గాంధీ పార్క్ లో సెక్యూరిటీ నిర్వహణ నగరపాలక సంస్థ వారు చేయడం జరిగింది. అయితే ఆ సేవ సుప్రీమ్ అనే సంస్థ నగరపాలక సంస్థ వారు సెక్యూరిటీ గార్డ్స్ కు నెలకు ఒక్కొక్కరికి 14,500 గా నిర్ణయించగా ఆ సంస్థ వారికి 9000, పదివేల రూపాయలు మాత్రమే చెల్లించడం జరిగింది. అంతేకాకుండా వారికి పీఎఫ్ ఈఎస్ఐ కూడా వారి ఖాతాలలో జమ చేయలేదు. డిసెంబర్ నెలలో ఆ సంస్థ టెండర్ కాలపరిమితి ముగియటంతో ఈ 13 మంది సెక్యూరిటీగార్డ్సను విధుల నుండి నిలుపుదల చేయడం జరిగింది. అయితే ఆ సమస్త మార్చి నెల వచ్చినప్పటికీ ఇంతవరకు వారికి చెల్లించవలసిన డిసెంబర్ నెల జీతం ఇప్పటివరకు వారి ఖాతాలలో జమ చేయలేదు. అయితే ఈ విషయాలు అన్నిటిపై నగరపాలక సంస్థ వారు ఎంతమందికి టెండర్ పిలిచారు, వారికి వేతనం ఒక్కొక్కరికి ఎంత నిర్ణయించారు. ఆ వేతనంలో పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించారా లేదా, ఇవన్నీ సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని పర్యవేక్షించాల్సిన అవసరం ప్రిన్సిపల్ ఎంప్లాయర్ గా కమిషనర్ కి ఉందా లేదా అనే వివరాలు తెలుపవల సినదిగా ఈ 13 మంది సెక్యూరిటీ గార్డ్స్ ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్, గుంటూరు నగరపాలక సంస్థ కమిటీలో సభ్యులుగా ఉన్నారు కాబట్టి డిసెంబర్ మాసంలో 28వ తేదీన రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం వివరాలు తెలుపవలసినదిగా నగరపాలక సంస్థ ను కోరడం జరిగింది. అయితే రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం వివరాలు డిసెంబర్ మాసంలో కోరినప్పటికీ రెండు నెలల కాలం గడిచిన ఇంత వరకు నగరపాలక సంస్థ కు చెందిన అధికారులు వాటి వివరాలు ఇంత వరకు ఇవ్వలేదని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో అప్పట్లో గాంధీ పార్కు సెక్యూరిటీ గార్డ్స్ కి ఇంచార్జిగా ఉన్న వార్డ్ ఎమినిటీ సెక్రటరీ మధు ఆ రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ విలువ తెలియనట్టుగా వ్యవహరిస్తూ ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ పై అధికారులపై నెపం మోపటం జరుగుతుంది. ఈ విషయంలో వార్డ్ ఏమినిటీ సెక్రటరీ మధు చెప్పిన ప్రకారం ఆయన పై అధికారులపై గౌరవంతో ఇప్పటివరకు నేను ఏ చర్యలు చేపట్టలేదని అయితే ఇప్పుడు మళ్లీ నగరపాలక సంస్థలు రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ వివరాలు ఇవ్వలేదు కాబట్టి మళ్లీ అప్పీల్ కు వెళ్లి అప్పటికి వివరాలు ఇవ్వకపోతే మన రాష్ట్ర రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని మధుబాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.



## పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ సున్నా వడ్డీకి రుణాలు



**నకరికల్లు, మేజర్ న్యూస్**

నకరికల్లు మండలంలోని నకరికల్లు రైతు సేవ కేంద్రం- 1 నందు మండల వ్యవసాయ అధికారి కే. దేవదాస్ మాట్లాడుతూ ఈరోజు వరకు నకరికల్లు మండ లంలో 8864 పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉండగా అందులో 3745 పీఎం కిసాన్ లబ్ధిదారులు రైతులు, నాన్ పి. ఎం కిసాన్ రైతులు 1685 మొత్తంగా 5430 రైతులు ఈరోజు వరకు రిజిస్టర్ అవ్వడం జరిగినది. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్టర్ ఐడి నెంబర్11 అంకెల విశిష్ట సంఖ్య ప్రతి ఒక్క రైతుకు జారీ చేయడం జరుగుతున్నది, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలకు ఈ రైతు విశిష్ట సంఖ్య అవసరం ఉంటుంది., పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, ఈ పంట నమోదు చేయుటకు,కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తులను కొనుగోలు చేయుటకు, యంత్ర పరికరాలను రాయితీపై సరఫరా చేయుటకు రైతు విశిష్ట సంఖ్య కార్డు అవసరం ఉంటుందన్నారు. రైతులందరూ కూడా తమ యొక్క ఆధార్ కార్డుతో పాటు పట్టాదారు పాస్ బుక్ నకలను మరియు ఆధార్ కు లింక్ అయినా ఫోన్ నెంబర్ను తీసుకొని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించి రైతు విశిష్ట సంఖ్యను పొందవలసిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని,గ్రామ రైతులు పాల్గొన్నారు

## 17వ రోజు డొక్కా సీతమ్మ అన్నదాన వితరణ






**సత్తెనపల్లి, మేజర్ న్యూస్**

సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ 120 నిరుపేద రోగులకు వారి సహాయకులకు ఉచితంగా భోజనం. జనసేన నాయకులు అప్పవరపు నరేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమం. దాత సత్తెనపల్లి ప్రాంత ఏ.బి. ఎన్ చానల్లో ఉద్యోగి అయినా నల్లూరి సుజాత కుమారుడైన నల్లూరి ఈషాన్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డా. శోభారాణి, సి.ఎస్.ఆర్.ఎమ్. ఎముకల, కీళ్ళ ప్రభుత్వ వైద్యులు డా.అప్పికట్ల ప్రవీణ్, డా .జీవన జ్యోతి పిజియో థెరపీ,దివ్వెల శ్రీనివాసరావు, గంజి వీరాస్వామి, సూరే రామ కోటేశ్వరరావు, కట్టమూరి అప్పారావు, ఆత్మకూరి శ్రీనివాసరావు, అప్పాపురపు సూర్య కుమారి, నాళం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల భారాన్ని పెంచే బడ్జెట్

## - ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి




**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అప్పుల భారాన్ని ప్రజలపై మరింత మోపే విధంగా ఉందని నేటి ఆర్థిక స్థితిని ప్రతిబింబించే విధంగా ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 3వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో రాష్ట్ర బడ్జెట్ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా 2000 వ సంవత్సరం వరకు 56 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వాలు అప్పులు చేస్తే, నేడు భాజాపా పాలనలో 200 లక్షల కోట్లకు రుణ భారం పెరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో కూడా 2023 - 24 నాటికి 10 లక్షల కోట్ల అప్పులు ఉంటే నేడు కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే మరో లక్ష కోట్ల అప్పు చేసిందని, 2025 - 26 బడ్జెట్ లో మరో లక్ష కోట్లకు పైగా అప్పులు చేయడానికి సిద్ధమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి చేరుతున్న ప్రయోజనం శూన్యమని, కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం హామీలను అమలు చేయకుండా రాజధాని నిర్మాణానికి గ్రాంటులు ఇవ్వ కుండా అప్పులు ఇప్పిస్తూ రుణ భారాన్ని పెంచుతుందన్నారు. మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షేక్ మస్తాన్ వలి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ప్రకటించిన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి పేరుతో ప్రతి మహిళకు ప్రతినెల ఇస్తానన్న 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, డ్వాక్రా మహిళలను వడ్డీ రహిత రుణాలకు నేటి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు జరగలేదన్నారు. రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చే శక్తి గల పోలవరం జాతీయ ప్రాజెక్టును బ్యారేజ్‌గా మార్చారని, బడ్జెట్ లో 6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం పోలవరానికి కేటాయించే బదులు కేంద్ర ప్రభుత్వం ను%గా%దే గ్రాంట్ రూపంలో కూటమి ప్రభుత్వం రాబట్టాలన్నారు. బడ్జెట్ పుస్తకం రియల్ ఎస్టేట్ బ్రోచర్ గా రంగులతో మెరుస్తుందని, ప్రజల జీవితాలలో మంచి మార్పుకు దోహద పడేలా లేదన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధి కోసం కేవలం 300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర పొందలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి నెలా 5000 కోట్ల రూపాయలు అప్పులు తీర్చడానికి బడ్జెట్ లో కేటాయింపులు ఉంటే, మరోవైపు మరో లక్ష కోట్లు అప్పు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడటం మంచిది కాదన్నారు. గతంలో నీటిపారుదల ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్ లలో 10నుండి 15 శాతం కేటాయిస్తే నేడు కేవలం 3.5 శాతం మాత్రమే కేటాయించడం దురదృష్టకరమన్నారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు నీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం 359 కోట్లు కేటాయించి రైతాంగాన్ని నిరాశ పరిచారన్నారు. బడ్జెట్‌లో కేటాయింపులకు ఆచరణలో వాస్తవిక వ్యయానికి సంబంధం ఉండటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టీ. ధనుంజయ రెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి, రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

# అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌ను యధావిధిగా కొనసాగించాలి

## కలెక్టరేట్ వద్ద నిరసనలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్




గుంటూరు మేజర్ న్యూస్:

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హను మంత రావు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ మాట్లాడుతూ కూటమి కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ఇచ్చిన హామీలు మరిచారని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ను రద్దు చేసి దాని స్థానములో ప్రైవేట్ కంపెనీ లకు, ఏజెన్సీ లకు ఇవ్వడానికి ఆలోచనలో ఉందని ఇప్పటివరకు కార్మికులు ప్రతి నెల ఒకటోవ తేదీన జీతాలు, పి. ఎఫ్, ఇ. ఎస్.ఐ లకు ఎటువంటి ఇబ్బంది లేదని, ఒకవేళ ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే మున్సిపల్ ఆప్కస్ ఉద్యోగ, కార్మికుల జీవితాలతో వారు చెలగాటం ఆడుతారని ఆరోపించారు. ప్రైవేట్ కంపెనీ లకు, ఏజెన్సీలకు కార్మికులను అప్పగించ రాదని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆప్కాస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తాయని ప్రకటించిన హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప ఆచరణలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒకపక్క నగరంలో జనాభా సంఖ్య పెరిగిపోతున్న కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం, నగర కమిషనర్ మాత్రం పారిశుధ్య పనులు కార్మికుల సంఖ్యను మాత్రం పెంచడం లేదని వాపో యారు. అదేవిధంగా చాలా సంవత్సరాల పాటు విధులు నిర్వహిస్తు మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆప్కాస్ ఉద్యోగ, కార్మికుల రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి కోట మాలాద్రి, మంగళగిరి పట్టణ కార్య దర్శి దుర్గారావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్ల వేతనాలను పెంచలేదని వారికి జీతాలు పెంచి న్యాయం చేయాలనీ, అదేవిధంగా కార్మి కులకు అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలనీ, బదిలీలుగా పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ కార్మికు లుగా కొనసాగించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీధర్, రమేష్, మంగ, బాలాజీ, వెంకటేశ్వర్లు, మాధవి, భూలక్ష్మి, బుజ్జి, సువార్తమ్మ, కోటేశ్వరరావు, వీరయ్య, మలమ్మ, నవీన్, దిలీప్, రాజు తదితరులు పాల్గొన్నారు..

# మార్చి 8న మెగాలోక్ అదాలత్

## రాజీమార్గమే రాజ మార్గమన్న సీనియర్ సివిల్ జడ్జి వి.విజయ్ కుమార్ రెడ్డి.

## పోలీస్ అధికారులతో సమావేశమైన జడ్జి





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జ్ మండల లోక్ అదాలత్ చైర్మన్ వి. విజయకుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 8 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా స్టేషన్ పరిధిలో ఉన్న క్రిమినల్ కేసుల్లో రాజీ పడదగిన సెక్షన్ కు సంబంధించిన కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఎక్కువగా ఈ నెల 8 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరమయ్యేలా దానిపై అందరు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కోర్టు పి.పి బగ్గి నరసింహారావు,పట్టణ సీఐ బ్రహ్మయ్య,రూరల్ సీఐ శ్రీనివాసరావు,పెదకూరపాడు సీఐ సురేష్, బెల్లంకొండ ఎస్. ఐ ప్రవీణ్,అమరావతి ఎస్. ఐ రాజశేఖర్,పెదకూరపాడు ఎస్. ఐ (2)అల్లూరి రెడ్డి,ముప్పాళ్ళ ఎ.ఎస్. ఐ మక్కెన మాధవరావు మరియు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కోర్టు కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

# కొత్త మోటారు వాహనాల చట్టం పట్ల అవగాహన అవసరం

## -కెఎల్ యు విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్.



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

కొత్త మోటారు వాహనాల చట్ట ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులకు విధించే జరిమానా మార్చి 1వ తేదీ నుంచి పెరిగిందని, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, లేనిపక్షంలో నిబంధనల ప్రకారం పోలీసుల కేసులు ఎదుర్కొని జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ వాహనదారులకు సూచించారు. సోమవారం యూనివర్శిటీ సీఎస్ఈ హానర్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం హైవేలోని సర్వీసు రోడ్డులో వచ్చే వాహనదారులకు కొత్త మోటారు వాహనాల చట్టం గురించి వాలంటీర్లు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. రోడ్డు భద్రత పాటించని వారికి కొత్త చట్ట ప్రకారం హెల్మెట్ లేకపోతే రూ. 1,000/-, లైసెన్స్ లేకపోతే రూ. పదివేలు, ఇన్సూరెన్స్ లేకపోతే రూ. 2 వేలు రెండవ సారి రూ.4 వేలు, రిజిస్ట్రేషన్ లేకుంటే రూ. రెండు వేల నుంచి రూ.ఐదు వేలు, రెండవ సారి రూ.8వేల వరకు, సౌండ్ పొల్యూషన్ రూ. వెయ్యి, రెండవ సారి రూ.2వేలు, మైనర్ డ్రైవింగ్ రూ.5వేలు, రేసింగ్ రూ.5వేలు, రెండవ సారి రూ.10వేలు, సెల్ ఫోన్ డ్రైవింగ్ రూ.1,500/- రెండవ సారి రూ.10వేలు, ఆటో డ్రైవర్ డ్రెస్ లేకపోతే రూ.200/-, ట్రిపుల్ రైడింగ్ రూ.1,500/- రెండవ సారి రూ.10వేలు జరిమానా కట్టాల్సి ఉంటుందని సీఎస్సీ హానర్స్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకరరావు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ ఇంఛార్జి వీసీ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

# ముస్లింల పాలిట సంజీవని 'గంజి'

-రంజాన్ నెలలో గంజికి ఎంతో ప్రాధాన్యత
-ఉపవాస దీక్షాధారులకు బలవర్ధక ఆహారంగా గంజి
-దాతల సహకారంతో మసీదుల వద్ద గంజి పంపిణీ



మంగళగిరి అంజుమన్ కార్యాలయం వద్ద గంజిని పంపిణీ చేస్తున్న దృశ్యం..



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

పూర్వం పేద ముస్లింలు అనేక మంది రంజాన్ ఉపవాస దీక్షలు ఉండేవారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఉపవాసం పూర్తి చేశాక ఆహారాన్ని తీసుకోవడానికి కూడా వారికి ఆర్థిక పరిస్థితి సహకరించేది కాదు. ఉపవాసం ఉన్నవారు ఇఫ్తార్ వేళకు అన్నం లేకున్నా కనీసం గంజినీళ్లైనా తీసుకోవాలనే భావనతో ఆనాటి నుంచి మసీదుల వద్ద గంజి పంపిణీ ఆనవాయితీగా కొనసాగుతుందని ముస్లిం పెద్దలు చెబుతున్నారు.

మొత్తం మీద రంజాన్ ఉపవాసం పాటించే ముస్లింలు ఇఫ్తార్ సమయంలో వివిధ రకాలైన పండ్లు, అల్పాహార పదార్థాలతో పాటు గంజి తీసుకోవడం పరిపాటిగా మారింది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు అన్న పానీయాలను పూర్తిగా పక్కన పెట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్న ముస్లింలకు 'గంజి' పసందు నిస్తుంది. ఉపవాసం పాటించే ముస్లింలు గంజి సేవించడం ద్వారా వారి కడుపును చల్ల బరచడమే కాకుండా బలవర్ధకంగా వారిని తీర్చిదిద్దుతుంది. ఉపవాసం విరమించే సమయంలో పండ్లు, అల్పాహార పదార్థాలతో పాటు గ్లాస్ గంజినైనా తాగేందుకు ముస్లింలు ఇష్టపడతారు.

**గంజి తయారీ విధానం ఇలా...**

బియ్యం రవ్వ లేదంటే బొంబాయి రవ్వను ఉపయోగించి ఈ గంజిని తయారు చేస్తారు. ఉల్లిపాయలు పచ్చిమిర్చి అల్లం, వెల్లుల్లి ముద్ద, టమాటాలు కొత్తిమీర, పుదీనా, కరివేపాకు, యాలకులు, దాల్చిన చెక్క, లవంగాలు, నెయ్యి లేకుంటే డాల్డా వాడతారు. ముందుగా మసాలా దినుసులు అన్నింటిని నెయ్యి లేదా డాల్డా లో వేయిస్తారు. ఒక పెద్ద వంట పాత్రలో నీళ్లు పోసి బాగా మరగనిస్తారు. నీళ్లు బాగా మరిగిన తర్వాత రవ్వను కలుపుతారు. ఆ తరువాత ముందుగా వేయించి పెట్టుకున్న మసాలా దినుసులు, సరిపడా ఉప్పు వేసి బాగా గంజి చిక్కబడేలా ఉడికిస్తారు. ఇలా తయారు చేసి పంపిణీ చేస్తారు. ఈ గంజిలో బూందీ వేసుకుని ఇష్టంగా తింటారు. ఉపవాస దీక్షాపరుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఈ గంజిని కుల, మతాలకు అతీతంగా ఇష్టపడటం విశేషం.

**దశాబ్దాలుగా గంజి పంపిణీ**

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కొత్తపేట ఈద్గా మసీదు, పాత బస్టాండ్ సెంటర్ లోని జామియా మసీదుల వద్ద గత నాలుగున్నర దశాబ్దాలుగా గంజి పంపిణీ చేస్తుండగా మస్జిద్ ఎ అమీర్ హంజా, యర్రబాలెం బసవతారక నగర్ లోని మసీద్ ఎ మొహమ్మద్ తదితర మసీదుల్లో గత కొన్నేళ్లుగా రంజాన్ మాసంలో ప్రతి రోజూ సాయంత్రం గంజి పంపిణీ చేస్తున్నారు. వందలాది మంది ముస్లింలు గంజి కోసం తరలివస్తున్నారు.

# విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు





**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం (ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే) వారోత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలోని స్కూళ్లలో మహిళా విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు మహిళల భద్రత ,హక్కులు సాధికారత, మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి విషయాలపై వ్యాసరచన పోటీలను జరిపారు. అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయ, సహకారాలు ఉంటాయని తెలియజేశారు. జిల్లా మహిళా రక్షక్ టీం సేవలు జిల్లాలోని ప్రతి మహిళలకు అందుబాటులో ఉంచామన్నారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్: 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని కోరారు.

# ఈ నెల 8న జాతీయ లోక్ అదాలత్..

**పిడుగురాళ్ల , మేజర్ న్యూస్:**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు మార్చి 8న రెండవ శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా గురజాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, జూనియర్ డివిజన్ పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఫుల్ అడిషనల్ ఇంచార్జ్ – చైర్మన్ కం సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయాలోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీలిటికేషన్ కేసులు, ముందస్తు వాద్యములును తదితర కేసులు రాజీవ్ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు.08-03-2025 రెండవ శనివారం న పిడుగురాళ్ల సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగును. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు..



బాబురావుకు ఏపీయూడబ్ల్యూజే

# మాచర్ల కమిటీ ఆర్థిక సాయం


**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:**

పట్టణంలోని పి.బి.ఆర్ న్యూస్ యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ బాబురావు అనారోగ్యంతో బాధ పడుతున్నట్లు తోటి విలేకరులు ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి దృష్టికి తీసుకు వెళ్లారు.వెంటనే స్పందించిన అధ్యక్షుడు శ్రీరామ్ మూర్తి, కమిటీ సభ్యులను కూడా తీసు కుని బాబురావు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు, కమిటీ సభ్యులు కలిసి బాబురావుకు కొంత ఆర్థిక సాయం అందించారు. బాబురావుకు ఏపీయూడ బ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ కమిటీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో కూడా అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి యూనియన్ తరపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టు మిత్రులకు ఎప్పుడు యూనియన్ తరపున సహకారం ఉంటుంది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజె కమిటీ సభ్యులు మాగులూరి రాంబాబు, జాన్ ఖాన్ పఠాన్, పులుసు శ్రీనివాసరెడ్డి మరియు మాచర్ల నియోజకవర్గ కమిటీ సభ్యులు బచ్చు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



హెనీ క్రిస్టినా కుమార్తె మెర్సీ ప్రిసిల్లా

## వివాహ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఏసురత్నం



**గుంటూరు మేజర్ న్యూస్ :**

తెనాలి పట్టణంలోని చెంచుపేట్ నందు చవాస్ గ్రాండ్ ఫంక్షన్ హాలులో కె .సురేష్ కుమార్ హెనీ క్రిస్టినా కుమార్తె మెర్సీ ప్రిసిల్లా వివాహ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంతో పాటు ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రూటు మార్చిన సైబర్ నేరగాళ్లు

నేటి దినపత్రి సూర్య బ్యూరో, గుంటూరు

ఆయన కానూరుకు చెందిన ఓ విశ్రాంత ప్రభుత్వ అధికారి (67). రెండు నెలల కిందట ఓ ఫోన్‌కాల్ వచ్చింది. లిఫ్ట్ చేయగానే స్క్రీన్‌పై ఓ అందమైన భామ ప్రత్యక్షమై తనను పరిచయం చేసుకుంది. తన భర్త దుబాయ్‌లో ఉంటారని, మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చి మూడ్రోజుల్లోనే వెళ్లిపోతారంటూ పేర్కొంటూ మాటలు కలుపుతూ తన ఒంటిపై వస్త్రాలను ఒక్కొక్కటిగా విప్పి పక్కన పడేసింది. అనంతరం రేపు మాట్లాడాతానంటూ ఫోన్ కట్ చేసిన పావుగంటకు వాట్సప్‌లో ఓ వీడియో వచ్చింది. అది కూడా ఆమె ఫోన్ నంబరు నుంచి రావడంతో అధికారి దానిని తెరిచారు. అది ఆమెతో జరిపిన నగ్న వీడియోకాల్ కావడంతో బెంబేలెత్తిపోయాడు. ఈలోగా మరో ఫోన్ వచ్చింది. ఈసారి తాను ముంబయికి చెందిన ఏసీపీనంటూ పోలీస్ డ్రస్‌లో ఉన్న ఓ అధికారి వీడియో కాల్‌లో ప్రత్యక్షమయ్యాడు. మహిళలకు ఫోన్లు చేసి నగ్నంగా వీడియో కాల్స్ మాట్లాడమని బెదిరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, మీపై కేసు కట్టి అరెస్టు చేయడానికి వస్తున్నానంటూ చెప్పడంతో విశ్రాంత అధికారి భయపడిపోయి తన పరువుపోతుందని బతిమిలాడాడు. అరెస్టు కాకుండా ఉండాలంటే రూ.7 లక్షలు తాము చెప్పిన ఖాతాకు పంపాలనడంతో ఆ మొత్తాన్ని పంపారు. నాలుగు రోజుల తరువాత తనకు వచ్చిన ఫోన్‌కాల్స్‌పై అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా అక్కడ తనలాగే మోసపోయిన మరో ముగ్గురు వృద్ధులు తారసపడడంతో అవాక్కయ్యారు.

- **ఇప్పుడు వృద్ధులే టార్గెట్.. మోసపోయిన వాళ్ళ స్టోరీస్ ఏంటి అంటే?**
- **సోషల్ మీడియాలో యువతుల తియ్యని మాటలు విని, నిజమేననుకొని నమ్మి కాల్ చేసి మోసిపోయిన వారు ఎందరో.**
- **న్యూడ్ కాల్స్ పేరుతో నిలువు దోపిడీ ఉదంతాలు ఎన్నో. విద్యార్థులు, యువకులు, ఉద్యోగులే వీరి లక్ష్యం.**
- **కానీ తాజాగా రూటు మార్చిన అమ్మాయిలు వృద్ధులకు ఎర వేస్తున్నారు. వీరి వలకు చిక్కిన వృద్ధులు విలవిలలాడుతున్నారు.**
- **ఇటీవల కృష్ణా జిల్లా పెనమలూరు ప్రాంతానికి చెందిన పలువురు వృద్ధులు వీరి బారిన పడిన ఉదంతాలే ఇందుకు ఉదాహరణ.**
- **పరువుపోతుందని రూ.7 లక్షలు పంపారు**

**మీతో పిల్లలు కలిగితే మహర్జాతకులు అవుతారు :**

పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన ఓ వడ్డీ వ్యాపారి(70) పిల్లలు విదేశాల్లో స్థిరపడగా భార్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఓ రోజు రాత్రి ఇతడికి ఓ వీడియోకాల్ వచ్చింది. అందులో అందమైన మహిళ తెరపై ప్రత్యక్షమై తనది మహారాష్ట్ర అని, తన భర్తతో తనకు పిల్లలు లేరని మీ పేరు జాతకం ఉన్న వ్యక్తులతో పిల్లలు కలిగితే వారు మహర్జాతకులు అవుతారనని జ్యోతిష్కుడు తెలిపారంటూ మనసులో మాట బయటపెట్టింది. ఇదే విధంగా నాలుగు రోజులు సాగిన వీరి వీడియోకాల్ సంభాషణలకు ఐదో రోజు బ్రేకు పడింది. అనంతరం ఈయనకు వాట్సప్‌లో వచ్చిన ఓ వీడియోకాల్‌లో ఆమెతో మాట్లాడిన దృశ్యాలు ఉండడంతో అతడు కంగుతిన్నాడు. తనకు వెంటనే రూ.10 లక్షలు పంపకపోతే తాను పోలీస్ కేసు పెడతానంటూ ఆమె బెదిరించడంతో పరువు పోతుందనే భయంతో అతడు ఆ మొత్తాన్ని ఆమెకు రెండు విడతల్లో పంపాడు. చివరకు ఓపోలీస్ అధికారికి తన మొర వినిపించి ఆమె ఉచ్చులోంచి బయటపడ్డాడు.

**లక్షల్లో వదిలించుకున్న మరో వృద్ధుడు :**

పోరంకికి చెందిన వృద్ధుడైన ఓ వ్యాపారి ఇటీవల ఓ యువతితో వీడియోకాల్‌లో సంభాషించి రూ.లక్షల్లో చెల్లించుకున్నాడు. తనను కాపాడలంటూ స్నేహితులతో మొరపెట్టుకొని వారి సలహా మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసి హనీట్రాప్ ఉచ్చులోంచి బయటపడ్డాడు. ఇటీవల కాలంలో ఈ తరహా కేసులు మా దృష్టికి వస్తున్నాయని పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలపారు. అనేక మంది బాధితులు ఈ ఉచ్చులో పడి రూ.లక్షలు పోగొట్టుకొంటున్నారని, పాకిస్థాన్ వంటి కొన్ని దేశాల నుంచి వచ్చే అనుమానిత వీడియోకాల్స్‌ను లిఫ్ట్ చేయకూడదని సూచించారు. లిఫ్ట్ చేసినా వారితో ఎక్కువ సేపు మాట్లాడకూడదని, మన దేశంలోనూ ఈ తరహా ఫోన్లు చేసే వారున్నారని, అప్రమత్తంగా ఉంటూ సకాలంలో పోలీసులకు సమాచారం అందిస్తే హనీట్రాప్ ఉచ్చులో చిక్కుకోకుండా ఉండవచ్చని అన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరణ్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 8019199991

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.